నోటిఫికేషన్స్

ఉద్యోగాలు

ఐఐటీ రూర్కీలో గ్రూప్ బి, సి పోస్టులు

రూర్కీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీఆర్) 78 గ్రూప్ బి, సి పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

- జూనియర్ టెక్నికల్ సూపరింటెండెంట్- 10
- అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్- 02
- అసిస్టెంట్ సేఫ్టీ ఆఫీసర్- 01
- జూనియర్ టెక్నికల్ ఆర్కిటెక్ట్- 01
- కోచ్- 02
- స్టాఫ్ నర్స్- 02
- జూనియర్ టెక్నికల్ సూపరింటెండెంట్ (పాథాలజీ)- 01
- జూనియర్ సూపరింటెండెంట్- 12
- జూనియర్ ల్యాబ్ అసిస్టెంట్- 23
- డ్రైవర్ గ్రేడ్ 2- 01
- జూనియర్ అసిస్టెంట్- 23

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఐటీఐ, 10+2, డిప్లొమా, డిగ్రీ, పీజీతో పాటు పని అనుభవం.
వయసు: 13-08-2023 నాటికి గ్రూప్ సి పోస్టులకు 18 నుంచి 27 ఏళ్లు; గ్రూప్ బి పోస్టులకు 18 నుంచి 32 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: స్క్రీనింగ్ టెస్ట్, సెకండ్ లెవల్ టెస్ట్ ఆధారంగా.
దరఖాస్తు రుసుము: యూఆర్ కేటగిరీకి రూ.500; ఓబీసీ/ ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.400; ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మహిళా అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 13-08-2023.
వెబ్‌సైట్: https://iitr.ac.in/

టీఐఎఫ్ఆర్-ముంబయిలో ..

ముంబయిలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రిసెర్చ్ (టీఐఎఫ్ఆర్) 20 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: సైంటిఫిక్ ఆఫీసర్, అడ్మిన్ ఆఫీసర్, నర్స్, ట్రేడ్స్ మ్యాన్, ల్యాబొరేటరీ అసిస్టెంట్ తదితరాలు.
అర్హత: పోస్టును అనుసరించి ఎస్ఎస్‌సీ/ ఐటీఐ/ గ్రాడ్యుయేషన్/ డీఎన్ఎం/ ఇంజినీరింగ్ డిప్లొమా/ పీజీ/ పీహెచ్‌డీ.
వయసు: 25-45 ఏళ్లు ఉండాలి.
వేతన శ్రేణి: నెలకు రూ.32877-రూ.124637 చెల్లిస్తారు.
ఎంపిక: రాతపరీక్ష, ట్రేడ్‌టెస్ట్/ ఇంటర్వ్యూ ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 12.08.2023.
వెబ్‌సైట్: https://tifrrecruitment.tifrh.res.in/applicants/

బెల్-చెన్నైలో 21 ఖాళీలు

చెన్నైలోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్) 21 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: ఇంజినీరింగ్ అసిస్టెంట్, టెక్నీషియన్, క్లర్క్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్.
అర్హత: పోస్టును అనుసరించి ఎస్ఎస్ఎల్‌సీ, ఐటీఐ/ బీబీఎం/ బీకాం/ ఇంజినీరింగ్ డిప్లొమా.
వయసు: 28 ఏళ్లు మించకూడదు.
జీతభత్యాలు: నెలకు రూ.21500-రూ.90000 చెల్లిస్తారు.
ఎంపిక: రాతపరీక్ష, ట్రేడ్ టెస్ట్/ స్కిల్ టెస్ట్ ఆధారంగా.
దరఖాస్తు ఫీజు: రూ.250.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 08.08.2023.
వెబ్‌సైట్: https://bel-india.in/Default.aspx

చదువు

కెరియర్, ఉన్నతవిద్యలకు సంబంధించి మీకు ఏ సందేహాలు ఉన్నా వాటిని మాకు పంపండి. నిపుణులు సమాధానాలు ఇస్తారు.

మా చిరునామా: **చదువు,** ఈనాడు కార్యాలయం, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రామోజీ ఫిల్మ్‌సిటీ – 501 512 edc@eenadu.in

ఇంటర్‌తో-6

ఉపాధికి హామీ.. ఫిజియో థెరపీ

బైపీసీ గ్రూపు విద్యార్థులు పరిగణించాల్సిన కోర్సుల్లో ఫిజియోథెరపీ ఒకటి. ఎన్నో రుగ్మతలకు మందులతోపాటు ఇది తప్పనిసరైంది. వైకల్యంతో బాధపడేవారు, ప్రమాదాల బారిన పడినవారు, శస్త్రచికిత్సలు చేయించుకున్నవారు, నొప్పులతో ఇబ్బందులు పడుతున్నవారు త్వరగా ఉపశమనం పొందడంలో ఫిజియోథెరపీ అస్త్రమైంది. అందువల్ల బ్యాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపీ (బీపీటీ) కోర్సు పూర్తి చేసుకున్నవారి ఉపాధికి ఢోకా లేదు. జాతీయ స్థాయిలో, ఏపీ, తెలంగాణలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలతోపాటు కార్పొరేట్ ఆసుపత్రులూ ఈ కోర్సును అందిస్తున్నాయి.

ప్రస్తుత మార్గదర్శకాల ప్రకారం.. ప్రతి పదివేల మందికీ ఒక ఫిజియోథెరపిస్టు ఉండాలి. ప్రస్తుతం అంతమంది నిపుణులు లేరు. అందువల్ల ఆసక్తి ఉన్నవారు ఈ కోర్సు పూర్తిచేసి, నిలదొక్కుకోవచ్చు. దేశంలో సుమారు 2 శాతం మంది ఏదో ఒక వైకల్యంతో బాధ పడుతున్నారని అంచనా. వృత్తి నేపథ్యం కారణంగా వస్తోన్న నొప్పులు, ఆటలు, ప్రమాదాల వల్ల ఏర్పడిన గాయాలు, పుట్టుకతో వచ్చే వైకల్యం, జీవనశైలి తెచ్చే సమస్యలు.. వీటి నుంచి వీలైనంత ఉపశమనం కలిగించడమే ఫిజియోథెరపిస్టుల కర్తవ్యం. ఇంటర్మీడియట్ బైపీసీ విద్యార్థులు, ఒకేషనల్ కోర్సుల అనంతరం బయాలజీ బ్రిడ్జికోర్సు పూర్తిచేసుకున్నవాళ్లు బ్యాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపీ (బీపీటీ)లో చేరవచ్చు. దీని తర్వాత ఆసక్తి ఉన్నవారు కోరుకున్న స్పెషలైజేషన్‌తో మాస్టర్ ఆఫ్ ఫిజియోథెరపీ (ఎంపీటీ) పూర్తిచేసుకోవచ్చు. అనంతరం పీహెచ్‌డీ దిశగానూ అడుగులేయవచ్చు.

కోర్సు ఇలా...

ఫిజియో థెరపీ కోర్సు పదో తరగతి తర్వాత ఇంటర్ ఒకేషనల్ విద్యలో భాగంగా పూర్తిచేసుకోవచ్చు. అలాగే డిప్లొమా ఇన్ ఫిజియోథెరపీ (డీపీటీ)నీ కొన్ని సంస్థలు అందిస్తున్నాయి. అయితే వీటి ప్రాధాన్యం, పరిధి తక్కువ. ఫిజియోథెరపిస్టుగా సేవలు అందించాలని ఆశించేవారు బ్యాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపీ (బీపీటీ)తో మేటి స్థాయిని అందుకోవచ్చు. ఈ కోర్సు వ్యవధి నాలుగేళ్లు. మరో ఆరు నెలలు ఇంటర్న్‌షిప్ తప్పనిసరి. బోధన అంతా ఆంగ్ల మాధ్యమంలోనే ఉంటుంది. కోర్సులో భాగంగా.. మానవ శరీర నిర్మాణం, వివిధ అవయవాల పనితీరు తెలుసుకుంటారు. అనాటమీ, ఫిజియాలజీ, పాథాలజీ, ఫార్మకాలజీ, సైకాలజీ, మెడికల్, సర్జికల్ కండిషన్లు, బయోమెకానిక్స్, కైనిసియాలజీ, డిజేబిలిటీ ప్రివెన్షన్, రిహాబిలిటేషన్.. మొదలైనవాటి గురించి నేర్చుకుంటారు.

ఈ కోర్సులో థియరీ, ప్రాక్టికల్స్ రెండింటికీ ప్రాధాన్యం ఉంటుంది. ఈ విభాగంలో రాణించడానికి.. ముఖ్యంగా శరీరంలో అంతర్గతంగా ఉన్న ఎముకలు, కండరాలు, నాడీ వ్యవస్థపై పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి. కోర్సు చదువుతున్నప్పుడే ఫిజియాలజీ, అనాటమీ, ఎక్సర్‌సైజ్ థెరపీ, ఎలక్ట్రోథెరపీ విభాగాలపై పట్టు సాధించాలి. కోర్సు పూర్తయిన తర్వాత విధుల్లో భాగంగా సమస్యలు ఉన్నవారికి పరికరాల సాయంతో ఉష్ణం, విద్యుత్తు, యాంత్రిక ఒత్తిడి, యాంత్రిక శక్తి ఉపయోగించడం, కొన్ని రకాల వ్యాయామాలు చేయించి ఉపశమనం కలిగిస్తారు.

ఏ నైపుణ్యాలుండాలి?

శారీరక దృఢత్వం ఉండాలి. కొన్నిసార్లు గంటలపాటు, పలు పద్ధతుల్లో, విడతలవారీ వ్యాయామాలు (థెరపీ) చేయించాలి. ఇందుకోసం శక్తి, ఓపిక, శారీరక సన్నద్ధత అవసరం. వైద్యులతో అనుసంధానమవుతూ, వాళ్ల సూచనలు పరిగణనలోకి తీసుకుని, అవసరాలకు తగ్గ సేవలు అందించాలి. నొప్పి కారణంగా రోగులు ఫిజియోను ఇష్టపడకపోవచ్చు లేదా చికిత్స మధ్యలోనే ఆపేయమని కోరవచ్చు. అందువల్ల థెరపీ ప్రాధాన్యాన్ని వివరించి, వారిని ఒప్పించగలిగే నైపుణ్యం పెంపొందించుకోవాలి. మాటలతోనూ కొంత మానసిక సాంత్వన కలిగేలా చూడాలి. సహనం, సేవాభావం ఉన్నప్పుడే సమర్థ ఫిజియోథెరపిస్టుగా రాణించడానికి వీలవుతుంది. ఈ వృత్తిలో పేరు సంపాదించడానికి కొన్నేళ్లు పడుతుంది. నైపుణ్యాల వృద్ధితో రాణించగలరు.

ఉన్నత విద్య

బీపీటీ పూర్తిచేసుకున్నవారు మాస్టర్ ఆఫ్ ఫిజియోథెరపీ (ఎంపీటీ) చదువుకోవచ్చు. ఈ కోర్సు వ్యవధి రెండేళ్లు. ఇందులో నచ్చిన స్పెషలైజేషన్ ఎంచుకోవచ్చు. మస్కులో స్కెలిటల్ సైన్సెస్, కార్డియో వాస్కులర్ అండ్ పల్మనరీ సైన్సెస్, న్యూరో సైన్సెస్, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్స్, ఆబ్స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ, జెరియాట్రిక్స్, కమ్యూనిటీ ఫిజియోథెరపీ, స్పోర్ట్స్ ఫిజియో థెరపీ.. మొదలైన వాటిలో ఏదైనా తీసుకోవచ్చు. వీటిని పూర్తిచేసుకున్నవారు సంబంధిత విభాగాల్లో స్పెషలిస్టుగా సేవలు అందించవచ్చు. ఎంపీటీ అనంతరం ఆసక్తి ఉన్నవారు పీహెచ్‌డీలో చేరవచ్చు. మేటి అవకాశాలకు పీజీ, బోధనలో రాణించడానికి పీహెచ్‌డీ ఉపయోగపడతాయి. ఫిజియో థెరపీ కోర్సులన్నింటికీ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజియోథెరపిస్ట్స్ (ఐఏపీ) అపెక్స్ బాడీగా వ్యవహరిస్తోంది.

అర్హతలు

ఇంటర్ బైపీసీ లేదా ఒకేషనల్ (ఫిజియోథెరపీ) లేదా ఇంటర్ ఒకేషనల్‌తో పాటు బయాలజీ, ఫిజికల్ సైన్స్‌లో బ్రిడ్జ్ కోర్సులు పూర్తిచేసినవారు, ఏపీ/ తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా బయాలజీ, ఫిజికల్ సైన్స్ కోర్సులు చదువుకున్నవారు అర్హులు.
డిసెంబరు 31, 2023 నాటికి 17 ఏళ్లు నిండాలి.

తాజా ప్రకటనలు

- తిరుమల తిరుపతి దేవస్థానాల ఆధ్వర్యంలో నడుస్తోన్న శ్రీవెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (స్విమ్స్) తిరుపతి బీపీటీలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. 50 సీట్లు ఉన్నాయి. ఈఏపీసెట్-2023 ర్యాంకుతో ప్రవేశం లభిస్తుంది. దరఖాస్తుకు గడువు తేదీ ఆగస్టు 5.
- ఏపీ, తెలంగాణలోని సంస్థల్లో ప్రవేశాలకు త్వరలో ప్రకటనలు వెలువడతాయి.
- కార్పొరేట్ ఆసుపత్రుల్లో ప్రవేశాలు జరుగుతున్నాయి.

ఉద్యోగాలు

బీపీటీ పూర్తిచేసుకున్నవారికి ఎక్కువగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉద్యోగాలు ఉంటాయి. ఎంపీటీ విద్యార్హతతో స్పెషాలిటీ విభాగాల్లో సేవలందించవచ్చు. న్యూరాలజీ, ఆర్థో, పీడియాట్రిక్స్ విభాగాల్లో ఎక్కువ అవకాశాలుంటాయి. రిహాబిలిటేషన్ కేంద్రాలు, పెయిన్ మేనేజ్‌మెంట్ సెంటర్లు, ప్రత్యేక పారశాలలు, విమెన్ వెల్‌నెస్ సెంటర్లు, పాలీ క్లినిక్‌లు, ఓల్డేజ్ హోంలు, హోం కేరింగ్, దివ్యాంగులకు సేవలందించే కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, పరిశ్రమలు, ప్రభుత్వ ఆసుపత్రులు, మానసిక చికిత్స కేంద్రాలు, నర్సింగ్ హోంలు/ ప్రైవేటు కేర్ సెంటర్లు, కార్పొరేట్ సంస్థలు, స్పోర్ట్స్ అకాడెమీలు, ఫిట్‌నెస్ సెంటర్లలో అవకాశాలు లభిస్తాయి. కెరియర్ ప్రారంభంలో వేతనం తక్కువగానే ఉంటుంది. అనుభవం, నైపుణ్యాలతో ఆకర్షణీయ ప్రోత్సాహాలు పొందవచ్చు. సొంత ప్రాక్టీస్‌తోనూ ఆదాయం పెంచుకోవచ్చు. సేవలందిస్తోన్న ప్రాంతం, థెరపీ విధానం బట్టి ఒక్కో సిట్టింగ్‌కూ రూ.500 వరకు పొందవచ్చు. కొన్ని సంస్థలు ప్రత్యేకంగా ఫిజియోథెరపీ సేవలకోసమే ఏర్పాటయ్యాయి. నగరాలు, పట్టణాల్లో వీటి ద్వారా ఉపాధి పొందవచ్చు. విషయపరిజ్ఞానం, ఆంగ్లంలో నైపుణ్యం ఉన్న ఫిజియో థెరపిస్టులు విదేశాల్లోనూ రాణించగలరు. యూఎస్, యూకే, ఆస్ట్రేలియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌తో పాటు పలు దేశాల్లో వీరికి గిరాకీ ఉంది. ఈ దేశాల్లో పెద్ద మొత్తంలో వేతనాలూ ఆశించవచ్చు. అమెరికాలో వీరిని ఫిజికల్ థెరపిస్టులుగా పిలుస్తారు.

తెలుగు రాష్ట్రాల్లో...

ఏపీ, తెలంగాణల్లో పలు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు బ్యాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపీ (బీపీటీ) కోర్సు అందిస్తున్నాయి. ఏపీలో ఆంధ్రా యూనివర్సిటీ శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ పరిధిలో 41 కళాశాలల్లో ఈ కోర్సు చదువుకోవచ్చు. తెలంగాణలో 22 ప్రైవేటు సంస్థల్లో బీపీటీ ఉంది. ఏపీలో డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ, తెలంగాణలో కాళోజీ నారాయణ రావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌ల ఆధ్వర్యంలో వీటిని నడుపుతున్నారు. ఇంటర్మీడియట్ బైపీసీ మార్కుల మెరిట్/ ఎంసెట్/ ఈఏపీసెట్/ నీట్ ర్యాంకుతో ప్రవేశం లభిస్తుంది.

మేటి సంస్థలు

- ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిజికల్ మెడిసిన్ అండ్ రిహాబిలిటేషన్, ముంబయి
- పండిట్ దీన్‌దయాళ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ పర్సన్స్ విత్ ఫిజికల్ డిజేబిలిటీస్, న్యూదిల్లీ
- పోస్టు గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్, చండీగఢ్
- క్రిస్టియన్ మెడికల్ కాలేజ్, వెల్లూరు
- మణిపాల్ అకాడెమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, మణిపాల్
- అపోలో కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ, హైదరాబాద్
- నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్), హైదరాబాద్
- శ్రీవెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (స్విమ్స్) తిరుపతి
- క్రిష్ణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (కిమ్స్), సికింద్రాబాద్
- యశోదా..అకాడెమీ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్, హైదరాబాద్
- గీతం, విశాఖపట్నం

(ఈ సంస్థలన్నీ ఇంటర్మీడియట్ మార్కుల మెరిట్ లేదా ప్రవేశ పరీక్షలో చూపిన ప్రతిభ లేదా ఎంసెట్/ ఈఏపీసెట్/ నీట్ ర్యాంకుతో కోర్సులోకి తీసుకుంటున్నాయి)

కేంద్రం ఆధ్వర్యంలో...

కేంద్రంలోని మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవరమెంట్ ఆధ్వర్యంలో నడుస్తోన్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ లోకోమోటివ్ డిజేబిలిటీస్ - కోల్‌కతా, స్వామీ వివేకానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రిహాబిలిటేషన్ ట్రైనింగ్ అండ్ రిసెర్చ్ - కటక్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ మల్టిపుల్ డిజేబిలిటీస్ - చెన్నై ఉమ్మడి పరీక్ష ద్వారా ఫిజియోథెరపీ కోర్సులో ప్రవేశాలు నిర్వహిస్తున్నాయి. ఈ మూడూ జాతీయ స్థాయిలో పేరున్న సంస్థలుగా గుర్తింపు పొందాయి.

తాజా ఇంటర్న్‌షిప్‌లు

విశాఖ, హైదరాబాద్, విజయవాడలలో

బిజినెస్ డెవలప్‌మెంట్ అండ్ టెలికాలింగ్

సంస్థ: మార్క్‌అప్
స్టైపెండ్: నెలకు రూ.8,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 3
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ మాట్లాడటం, మార్కెటింగ్, ఎంఎస్-ఎక్సెల్ నైపుణ్యాలు
internshala.com/i/11cb64

వరంగల్, బెంగళూరులలో

సేల్స్

సంస్థ: పిక్ మై వర్క్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 3
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్, కన్నడ, తెలుగు మాట్లాడటం, మార్కెటింగ్ నైపుణ్యాలు
internshala.com/i/81e697

విశాఖపట్నంలో

అకడమిక్ కౌన్సెలింగ్

సంస్థ: హలో గ్లోబల్
స్టైపెండ్: నెలకు రూ.3,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 4
అర్హతలు: ఇంగ్లిష్, హిందీ, తెలుగు మాట్లాడటం, ఎంఎస్-ఎక్సెల్ నైపుణ్యాలు
internshala.com/i/8e36bb

వర్క్ ఫ్రమ్ హోమ్

జావా డెవలప్‌మెంట్

సంస్థ: సన్‌బేస్ డేటా
స్టైపెండ్: నెలకు రూ.30,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 10
అర్హతలు: సీఎస్ఎస్, హెచ్‌టీఎంఎల్, జావా, జావాస్క్రిప్ట్, యూఐ అండ్ యూఎక్స్ డిజైన్ నైపుణ్యాలు
internshala.com/i/f514a1

స్టాక్ మార్కెట్ మేనేజ్‌మెంట్

సంస్థ: గ్రోత్‌క్లూస్
స్టైపెండ్: నెలకు రూ.1,000-4,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 28
అర్హతలు: డిజిటల్ మార్కెటింగ్, మార్కెటింగ్, సేల్స్‌ఫోర్స్ నైపుణ్యాలు
internshala.com/i/4fd612

సేల్స్

సంస్థ: గ్లోబల్‌ఫెయిర్ ఇంప్లెక్స్
స్టైపెండ్: నెలకు రూ.8,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 7
అర్హతలు: సేల్స్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
internshala.com/i/a9e650

మార్కెటింగ్

సంస్థ: షైన్ ప్రాజెక్ట్స్
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 11
అర్హతలు: మార్కెటింగ్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
internshala.com/i/b3aa03

గ్రాఫిక్ డిజైన్

సంస్థ: సిద్ధి వినాయక క్రియేటివ్ ల్యాబ్స్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 11
అర్హతలు: అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, ఇల్‌స్ట్రేటర్, ఇన్‌డిజైన్, ఫొటోషాప్, ప్రీమియర్ ప్రో, ఫిగ్మా, వీడియో ఎడిటింగ్ నైపుణ్యాలు
internshala.com/i/27f583

బ్యాంక్ నోట్‌ప్రెస్‌లో ఉద్యోగాలు

సెక్యూరిటీ ప్రింటింగ్ అండ్ మైనింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌కు చెందిన తొమ్మిది యూనిట్లలో కేంద్రప్రభుత్వ రంగ సంస్థ.. 'బ్యాంక్ నోట్ ప్రెస్' (బీఎన్ఎస్) ఒకటి. దేవాస్ (ఎంపీ)లోని ఇది తాజాగా సూపర్‌వైజర్, జూనియర్ టెక్నీషియన్‌ల నియామకానికి ప్రకటన విడుదల చేసింది. పోస్టులను బట్టి ఐటీఐ, డిప్లొమా, బీఈ, బీటెక్, బీఎస్సీ విద్యార్హతతో అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థుల ఎంపిక ఆన్‌లైన్ ఆబ్జెక్టివ్ పరీక్ష ద్వారా జరుగుతుంది. సూపర్‌వైజర్, జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్, టెక్నీషియన్ పోస్టులకు ఆన్‌లైన్ పరీక్షలు వేర్వేరుగా నిర్వహిస్తారు.

1) సూపర్‌వైజర్ (ప్రింటింగ్): 8 ఖాళీలున్నాయి. ప్రింటింగ్ టెక్నాలజీ/ ఇంజినీరింగ్ డిప్లొమా ఫస్ట్‌క్లాస్‌లో పాసవ్వాలి. లేదా సంబంధిత విభాగంలో బీఈ/బీటెక్ చేసినవారూ దరఖాస్తు చేయొచ్చు.

2) సూపర్‌వైజర్ (కంట్రోల్): 3 పోస్టులున్నాయి. ప్రింటింగ్/ మెకానికల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమేషన్ టెక్నాజీ/ కంప్యూటర్ సైన్స్ డిప్లొమా ఫస్ట్‌క్లాస్‌లో పాసవ్వాలి. లేదా సంబంధిత విభాగంలో బీటెక్/బీఈ/బీఎస్సీ ఇంజినీరింగ్ చేసినవారూ దరఖాస్తు చేయొచ్చు.

3) సూపర్‌వైజర్ (ఇన్‌స్ట్రుమేషన్ టెక్నాలజీ): 1 పోస్టు. ఐటీ/ కంప్యూటర్ ఇంజినీరింగ్/ కంప్యూటర్ సైన్స్ డిప్లొమా ఫస్ట్‌క్లాస్‌లో పాసవ్వాలి. లేదా బీటెక్/బీఈ/బీఎస్సీ ఇంజినీరింగ్ చేసిన అభ్యర్థులూ దరఖాస్తు చేయొచ్చు. సూపర్‌వైజర్ పోస్టులకు గరిష్ఠ వయసు 30 ఏళ్లు.

4) జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్: 4 పోస్టులు. 55 శాతం మార్కులతో డిగ్రీ, కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి. ఇంగ్లిష్‌లో నిమిషానికి 40 పదాలు/హిందీలో 30 పదాలను కంప్యూటర్‌పైన టైప్ చేయగలగాలి. ఈ పోస్టుకు గరిష్ఠ వయసు 28 ఏళ్లు.

5) జూనియర్ టెక్నీషియన్ (ప్రింటింగ్): 27 పోస్టులు. ప్రింటింగ్‌లో ఐటీఐ సర్టిఫికెట్ ఉండాలి. లేదా ప్రింటింగ్ టెక్నాలజీలో ఫుల్‌టైమ్ డిప్లొమా ఉండాలి.

6) జూనియర్ టెక్నీషియన్ (కంట్రోల్): 25 పోస్టులు. హ్యాండ్ కంపోజింగ్‌లో ఐటీఐ సర్టిఫికెట్ ఉండాలి లేదా ప్రింటింగ్ టెక్నాలజీలో డిప్లొమా చేయాలి.

7) జూనియర్ టెక్నీషియన్ (ఇంక్ ఫ్యాక్టరీ): 15 పోస్టులు. అటెండెంట్ ఆపరేటర్/ ల్యాబొరేటరీ అసిస్టెంట్/ మెషినిస్ట్ ట్రేడ్/ మెషినిస్ట్ గ్రైండర్‌ట్రేడ్/ ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ ట్రేడ్‌లో ఐటీఐ సర్టిఫికెట్ ఉండాలి. లేదా సంబంధిత ట్రేడుల్లో డిప్లొమా ఉండాలి.

8) జూనియర్ టెక్నీషియన్ (మెకానికల్/ ఎయిర్ కండిషనింగ్): 3 పోస్టులు. ఐటీఐ ఫిట్టర్ సర్టిఫికెట్ లేదా మెకానికల్ (ఫిట్టర్) డిప్లొమా పాసవ్వాలి.

9) జూనియర్ టెక్నీషియన్ (ఎలక్ట్రికల్/ ఇన్‌స్ట్రుమేషన్ టెక్నాలజీ): 4 పోస్టులు. ఐటీఐ ఎలక్ట్రికల్/ ఇన్‌స్ట్రుమేషన్ టెక్నాలజీ సర్టిఫికెట్ లేదా ఎలక్ట్రికల్/ ఇన్‌స్ట్రుమేషన్ టెక్నాలజీ డిప్లొమా పాసవ్వాలి.

10) జూనియర్ టెక్నీషియన్ (సివిల్/ ఎన్వీరాన్‌మెంట్): 1 పోస్టు. ఐటీఐ వెల్డర్ సర్టిఫికెట్/ సివిల్ (వెల్డర్) డిప్లొమా ఉండాలి. టెక్నీషియన్ పోస్టులకు గరిష్ఠ వయసు 25 సంవత్సరాలు.

గరిష్ఠ వయసులో ఎస్సీ/ఎస్టీలకు 5 ఏళ్లు, ఓబీసీలకు 3 ఏళ్లు, దివ్యాంగులకు 10 నుంచి 15 ఏళ్లు, ఎక్స్-సర్వీస్‌మెన్‌కు 3 నుంచి 8 ఏళ్ల మినహాయింపు ఉంటుంది. డిపార్ట్‌మెంట్ అభ్యర్థులకు గరిష్ఠ వయసు లేదు. దరఖాస్తు ఫీజు ఎస్సీ/ ఎస్టీ/ ఎక్స్-సర్వీస్‌మెన్/ పీడబ్ల్యూడీ అభ్యర్థులకు రూ.200. ఇతరులకు రూ.600.

పరీక్ష ఎలా ఉంటుంది?

సూపర్‌వైజర్ పోస్టుకు: 1) టెక్నికల్/ప్రొఫెషనల్ నాలెడ్జ్ ప్రశ్నలు 50 (125 మార్కులు), 2) జనరల్ అవేర్‌నెస్ 30 ప్రశ్నలు (30 మార్కులు), 3) ఇంగ్లిష్ లాంగ్వేజ్ 25 ప్రశ్నలు (25 మార్కులు), 4) లాజికల్ రీజనింగ్ 30 ప్రశ్నలు (30 మార్కులు), 5) క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ 30 ప్రశ్నలు (30 మార్కులు). మొత్తం 165 ప్రశ్నలకు 240 మార్కులు ఉంటాయి. వ్యవధి 120 నిమిషాలు.

జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ పోస్టుకు: పరీక్ష రెండు ఫేజుల్లో జరుగుతుంది. ఫేజ్-1లో టైపింగ్ స్కిల్ టెస్ట్, ఫేజ్-2లో ఆన్‌లైన్ పరీక్ష ఉంటుంది. టైపింగ్ స్కిల్ టెస్ట్‌లో పాసైన అభ్యర్థులను ఆన్‌లైన్ పరీక్షకు ఎంపిక చేస్తారు. టైపింగ్ టెస్ట్ ఇంగ్లిష్ లేదా హిందీలో ఉంటుంది. ఆన్‌లైన్ పరీక్షలో 1) జనరల్ అవేర్‌నెస్ 50 ప్రశ్నలకు (50 మార్కులు), 2) ఇంగ్లిష్ లాంగ్వేజ్ 50 ప్రశ్నలకు (50 మార్కులు), 3) లాజికల్ రీజనింగ్ 50 ప్రశ్నలకు 50 మార్కులు, 4) క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ 50 ప్రశ్నలకు (50 మార్కులు). మొత్తం 200 ప్రశ్నలకు 200 మార్కులు. వ్యవధి 120 నిమిషాలు.

జూనియర్ టెక్నీషియన్ పోస్టుకు: 1) టెక్నికల్/ ప్రొఫెషనల్ నాలెడ్జ్ 50 ప్రశ్నలు (75 మార్కులు), 2) జనరల్ అవేర్‌నెస్ 15 ప్రశ్నలు (15 మార్కులు), 3) ఇంగ్లిష్ లాంగ్వేజ్ 15 ప్రశ్నలు (15 మార్కులు), 4) లాజికల్ రీజనింగ్ 10 ప్రశ్నలు (10 మార్కులు), 5) క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ 10 ప్రశ్నలు (10 మార్కులు). మొత్తం 100 ప్రశ్నలకు 125 మార్కులు. వ్యవధి 120 నిమిషాలు.

ప్రశ్నపత్రం హిందీ, ఇంగ్లిష్ భాషల్లో ఉంటుంది. నెగెటివ్ మార్కులు లేవు. ఆన్‌లైన్ పరీక్ష సెప్టెంబర్/ అక్టోబర్ నెలల్లో ఉండొచ్చు. తెలుగు రాష్ట్రాల అభ్యర్థులకు ఆన్‌లైన్ పరీక్షను హైదరాబాద్‌లో మాత్రమే నిర్వహిస్తారు.

సన్నద్ధత ఎలా?

సూపర్‌వైజర్, టెక్నీషియన్ పోస్టులకు జరిగే ఆన్‌లైన్ పరీక్షలో.. టెక్నికల్/ ప్రొఫెషనల్ నాలెడ్జ్ ప్రశ్నలకు 75 మార్కులు కేటాయించారు. ఆయా సబ్జెక్టులపై అవగాహన పెంచుకుని, రివిజన్ చేసుకోవాలి.

- అందుబాటులో ఉండే సమయం చ